వైఎస్ఆర్-అన్నమయ్య వార్త

తెలుగు జాతీయ దినపత్రిక

శుక్రవారం 30 ఆగష్టు 2024

మరో నెల జీతాన్ని విరాళంగా ప్రకటించిన రాష్ట్ర మంత్రి మండిపల్లి

రాయచోటి, ఆగస్టు 29, ప్రభాతవార్త:

జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా పేద క్రీడాకారులకు సహాయార్థం రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి విరాళం ప్రకటించారు. ఇది వరకే రాజధాని నిర్మాణానికి మొదటి నెల జీతం అందజేసిన విషయం తెలిసిందే. మరో నెల జీతాన్ని రూ.3,16,000పేద క్రీడాకారుల అవసరాల నిమిత్తం అందజేస్తున్నట్లు తెలిపారు.

గొంతుకోసుకొని వృద్ధుడు ఆత్మహత్యాయత్నం

మదనపల్లెక్రైం, ఆగస్టు 29 ప్రభాతవార్త :

గొంతుకోసుకొని ఓ వృద్ధుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ సంఘటన గురువారం సాయంత్రం పుంగనూరు మండలంలో కలకలం రేపింది. ఇందుకు సంబంధించి మదనపల్లె ఆసుపత్రి ఆవుట్‌పోస్టు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పుంగనూరు మండలం వనమలదిన్నె పంచాయితీ, బసవినాయునిపల్లెకు చెందిన మునెప్ప కుమారుడు గట్టప్ప(78) భార్య లక్ష్మిదేవి పదేళ్ళ క్రితం మృతి చెందడంతో అటునుంచి ఒంటరిగా జీవనం సాగిస్తున్నాడు. ఈ జీవితంపై విరక్తి చెంది ఇంటిలోనే కత్తితో గొంతు కోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. 108లో మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఈ ఘటనపై పుంగనూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ర్యాగింగ్ భూతానికి ఇంజినీరింగ్ విద్యార్థి బలి

- కలికిరి జేఎన్‌టీయూ కళాశాలలో విచ్చలవిడిగా ర్యాగింగ్

కలికిరి, ఆగస్టు 29, ప్రభాతవార్త:

ర్యాగింగ్ భూతానికి ఇంజినీరింగ్ విద్యార్థి బలైన సంఘటన కలికిరి జేఎన్‌టీయూ కళాశాలలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. కలికిరి జేఎన్‌టీయూ కళాశాలలో సరైన పర్యవేక్షణ లేక రోజు రోజుకు ర్యాగింగ్ విచ్చలవిడి అయ్యింది. కడప జిల్లా మైదుకూరుకు చెందిన విద్యార్థి ప్రవీన్(21) జేఎన్‌టీయూలో మెకానికల్ అభ్యసించేందుకు చేరాడు. కళాశాల హాస్టల్‌లో ఉంటూ వెళ్తున్నాడు. అయితే కళాశాలలోని సీనియర్ విద్యార్థుల ర్యాగింగ్ తట్టుకోలేక కుటుంబ సభ్యులకు చెప్పుకోలేక చదువుకోవాలని ఆశ ఉన్నప్పటికీ సీనియర్ విద్యార్థుల ఒత్తిడికి తట్టుకోలేక ఇంటికి వెళ్లాడు. కళాశాల అంటేనే భయపడి పోయాడు. ప్రవీణ్ మనస్తాపానికి గురై పురుగుల మందు సేవించి ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ప్రవీణ్ తండ్రి నాగేంద్ర మెకానిక్‌గా పని చేసుకుంటూ తన కుమారున్ని ఉన్నత చదువులు చదివించాలని ఆశ పడ్డాడు. అంతలోనే ర్యాగింగ్ భూతం విద్యార్థిని బలిగొంది. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. గతంలో కూడా ఇక్కడ ర్యాగింగ్‌కు తట్టుకోలేక జూనియర్ విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటనలు కూడా జేఎన్‌టీయూలో జరిగినట్లు సమాచారం కానీ కలికిరి జేఎన్‌టీయూను పర్యవేక్షించి కళాశాలలో జరుగుతున్న సంఘటనపై కళాశాల అధ్యాపకులు పలు సూచనలు, సలహాలు ఇవ్వాల్సిన ఉన్నతాధికారులు తూతూ మంత్రంగా రావడం, వెళ్లిపోవడం జరుగుతుండడంతో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. కళాశాలలో విద్యార్థులు రాత్రివేళల్లో హాస్టల్ నుంచి బయటకు రావడం 11 గంటల వరకు బయటే ఉండి ఆ తరువాత కళాశాల హాస్టల్‌కు వెళ్లడం, కళాశాల ఆవరణలో ఘర్షణ పడడం లాంటి ఘటనలు జరుగుతున్నాయి. కలికిరి మండలంలో మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి పలు విద్యా సంస్థలను మంజూరు చేయించడంతో పక్క జిల్లాల నుంచే పక్క రాష్ట్రాల నుంచి సైతం విద్యార్థినీ విద్యార్థులు కలికిరి సంస్థల్లో విద్యనభ్యసిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు జరుగుతుండడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ఎక్కడ రక్షణ లేకుండా పోతోందని ఆందోళన చెందుతున్నారు. గతంలో కూడా విద్యార్థులకు సరైన భోజన, మంచినీటి సదుపాయాలు లేక రోడ్డు ఎక్కిన ఘటనలు కళాశాలలో ఉన్నాయి. ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన ప్రిన్సిపల్ పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. గురువారం ఆత్మహత్యకు పాల్పడిన విద్యార్థి చిత్రపటానికి కళాశాల ప్రిన్సిపల్, ఉన్నతాధికారులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ విషయంపై ప్రభాతవార్త ప్రిన్సిపల్ వివరణ కోరేందుకు ప్రయత్నించగా ఆయన స్పందించలేదు. దీంతో కళాశాలలో పర్యవేక్షణ ప్రిన్సిపల్ ఎలా ఉంటుందో అర్థమవుతుంది. ఇకనైనా జేఎన్‌టీయూలో రిజిస్ట్రార్, వైస్‌చాన్సలర్‌లు స్పందించి కళాశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నమయ్య జిల్లా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి రాత్రివేళల్లో గస్తీలు ముమ్మరం చేయడం, ర్యాగింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, అల్లరి పిల్లలపై చర్యలు తీసుకోవాలని విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

క్రీడలపట్ల ఆసక్తి పెంచుకోవాలి

- ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడను జీవితంలో ఒక భాగంగా పెట్టుకోవాలి

- ఆరోగ్యమే మహాభాగ్యం - జిల్లా కలెక్టర్ శివశంకర్

కడప, ఆగస్టు 29, ప్రభాతవార్త

క్రీడల వల్ల భౌతిక వికాసం, దేహదారుఢ్యం పెరుగుతుందని ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడను జీవితంలో భాగంగా పెట్టుకోవాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ అన్నారు. గురువారం స్థానిక జిల్లాస్పోర్ట్స్ అథారిటీ మైదానం నందు జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని నేషనల్ స్పోర్ట్స్‌డేలో భాగంగా వివిధ రకాల క్రీడాకారులకు పోటీను నిర్వహించి బహుమతులను ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరూ ఏదో ఒక క్రీడను జీవితంలో ఒక భాగంగా పెట్టుకోని భౌతిక వికాసం, దేహదారుఢ్యం, మానసిక వికాసం పెంచుకోవాలని క్రీడల వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. యువత, విద్యార్థులతోపాటు క్రీడలలో కూడా రాణించాలని ఉన్నతస్థితికి ఎదగాలని అన్నారు. క్రీడలలో మెలకువలను తెలుసుకుని రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి, అంతర్జాతీయస్థాయిలలో రాణించి జిల్లాకు, రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని నేడు నేషనల్ స్పోర్ట్స్‌డేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు వైఎస్ఆర్ కడప జిల్లాలో అతి ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. అందులో భాగంగానే నెల 25వ తేది నుండి అనేక కార్యక్రమాలు 20 రకాల క్రీడాపోటీలను నిర్వహించి, జిల్లాస్థాయిలో పోటీలను నిర్వహించి క్రీడాకారులు అందరికి కూడా బహుమతులు ప్రదానం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఒక ర్యాలీని ఏర్పాటు చేయడం జరిగిందని యువతలో విద్యార్థులో క్రీడా స్ఫూర్తిని పెంచడానికి ఆసక్తి పెంచడానికి ఈ ర్యాలీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే వివిధ క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం క్రీడల వల్ల ఏక ప్రయోజనాలు ఉన్నందువల్ల ప్రతి ఒక్కరూ కూడా వారి దినచర్యలో ఏదో ఒక క్రీడను జీవితంలో భాగంగా అది అన్ని రకాలుగా ప్రయోజనాలు ఉంటాయని సందేశం ఇవ్వడం కొరకే ఈ రోజు మన రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్‌డేను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరూ కూడా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. తొలుత హాకీ దిగ్గజం ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు శాలువాలో సత్కరించి జ్ఞాపికలను కలెక్టర్ చేతుల మీదుగా అందించారు. అంతకుముందు హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని నేషనల్ స్పోర్ట్స్‌డే సందర్భంగా స్థానిక కోడిరెడ్డి సర్కిల్ వద్ద జిల్లా కలెక్టర్ చేతులమీదుగా 3 కిమీ ర్యాలీని క్రీడాజ్యోతిని వెలిగించి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ కోటిరెడ్డి సర్కిల్ నుండి ప్రారంభమై 7రోడ్లు, పాతరిమ్స్ సర్కిల్, శ్రీకృష్ణదేవరాయల విగ్రహం మీదుగా మున్సిపల్ స్టేడియం, వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో డిఎస్‌డిఓ జగన్నాధ్‌రెడ్డి, స్టెప్ సిఇఓ సాయిగ్రెస్, వివిధ క్రీడల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాష దినోత్సవం

ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు

ముద్దనూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త:

తెలుగు భాష దినోత్సవం సంధర్భంగా తెలుగు తొలి శాసనం లభ్యమైన యర్రగుంట్ల మండలం కలమళ్ల గ్రామం నందు గురువారం నాడు నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఉప రాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకటయ్యనాయుడు, జమ్మలమడుగు శాసన సభ్యులు ఆదినారాయణ రెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి, జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, జిల్లా జాయింట్ కలెక్టర్ అదితీ సింగ్, కమళాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పుత్త నరసింహారెడ్డిలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ అసలు తెలుగు భాష దినోత్సవం ఎందుకు జరుపుకుంటున్నామంటే తెలుగు భాష పదంలోనే ఎంతో మాధుర్యం ఉంది కదా తేనెలొలుగు బాష మన తెలుగుభాష అమ్మదనం నిండిన కమ్మనైన భాష మన తెలుగు బాష ఆగస్టు 29వ తేదిన ఒక ప్రత్యేకత ఉంది. వ్యవహారిక బాష ఉద్యమకర్త అయిన గిడుగు వెంకట రామమూర్తి పంతులు గారి పుట్టినరోజు ఈ రోజు గ్రాంధిక భాషలో ఉండే పాఠ్యాంశాలను వాడుక భాషలలోకి మార్చాలని ఎంతగానో కృషి చేసిన వారు గిడుగు వెంకట రామమూర్తి పంతులు గారు. తెలుగు భాషకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయం ప్రతి విద్యార్థికి సులువైన పద్ధతిలో పాఠ్యాంశాలు ఉండాలని ఆలోచించి మన ఇంట్లో మాట్లాడే బాష బడిలో మాట్లాడే భాష వేరువేరుగా ఎందుకు ఉండాలి అని అనుకొని వాడుక భాషలోనే పాఠ్యాంశాలు ఉండాలి అని ఉద్యమం చేశాడు. ఈయన చేసిన కృషిని గుర్తించి ఈయన పుట్టినరోజు అనగా ఆగస్టు 29న తెలుగుభాషా దినోత్సవంగా జరుపుకుంటారు. మనిషి పుట్టిన తర్వాత మొట్టమొదటగా భాష నేర్చుకునేది అమ్మ ఒడిలోనే అదే మన మాతృభాష ఈ సృష్టిలో 84లక్షల జీవరాశులు ఉన్నాయి, కానీ అందులో ఒక మానవునికి మాత్రమే తమ మనస్సులోని భావోద్వేగాలను బయట పెట్టడానికి భాష అని ఆయుధం తోడపడుతుంది. ఈ భాష ద్వారా బావాలను వ్యక్తపరిచగలం ఎన్ని భాషలు ఉన్నాయి. మన మాతృభాష యొక్క గొప్పదనం గురించి వేరే చెప్పనవసరం లేదు. మన తెలుగు భాషలోని పద్యాలు కవితలు, గేయాలు, చంధస్సు మొదల గునవి వాటికి అవే సాటి వాటికి లేవు పోటీ అందుకే అన్నారు శ్రీ కృష్ణదేవరాయలు దేశభాషలందు తెలుగు లెస్స అని తీనిని బట్టి తెలుస్తుంది. మన తెలుగు బాష యొక్క గొప్పతనం కానీ ఈ రోజుల్లో కొంతమంది తెలుగునే మర్చిపోతున్నారు.

మొదట మాతృభాషకు ప్రాధాన్యత ఇవ్వాలి తెలుగు రాని వారితో ఇతర భాషల్లో మాట్లాడడంలో తప్పులేదు కానీ తెలిసిన వారితో కూడ పరభాషలో మాట్లాడటం మన భాషను మనం తక్కువ చేసుకోవడమే అన్నారు. తల్లిపాల వంటిది పరభాష పూత పాట వంటిది అని కొమ్మ రాజు లక్ష్మణరావు చెప్పారు అనగా ఏ ప్రాంతం వారికి నైనా వారి భాష అమ్మలాంటిది అటువంటి కమ్మనైన మన మాతృభాషలోనే మనం భాషించుదాం అని మన గిడుగు వెంకట రామమూర్తి పంతులు గారు తెలిపారు. ఇది మన తెలుగు బాష యొక్క గొప్పతనం. ఈ కార్యక్రమానికి జిల్లాలో ఉన్న నాయకులు, విధ్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వెంకయ్యనాయుడు దృష్టికి కేంద్రీయ విద్యాలయం పనులు

రాజంపేట ఆర్బన్, ఆగస్టు 29, ప్రభాతవార్త:

రాజంపేటలో కేంద్రీయ విద్యాలయం శాశ్వత భవణాల నిర్మాణం పనులు చేపట్టేందుకు నిధులు కేటాయించిన అతిగతి లేదని మాజీ ఉప రాష్ట్రపతి దృష్టికి బిజెపి నేతలు తీసుకువెళ్లారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు పోతుగుంట రమేష్ నాయుడు, బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతూ రమేష్ నాయుడు ఇతర నాయకులు కలిశారు. రాజంపేట రైల్వే స్టేషన్‌లో వెంకయ్య నాయుడుకు ఘణస్వాగతం పలికి సన్మానించారు. ఈ సంధర్భంగా వెంకయ్యనాయుడుకి రాజంపేట కేంద్రీయ విద్యాలయం భవణాల నిర్మాణం పనులు వెంటనే జరిగేలా చూడాలని వినతిపత్రం అందజేశారు. 2021లో 18.5కోట్ల నిధులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2.23 ఎకరాల భూమిని కేటాయించింది అన్నారు. అయితే ఇంతవరకు పనులు ప్రారంభించలేదని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం పలువురు బిజెపి, తెలుగుదేశం నాయకులు మాజీ ఉపరాష్ట్రపతిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంధర్భంగా ఆయనను సన్మానించారు. వెంకయ్య నాయుడిని కలిసిన వారిలో బిజెపి నేతలు కృష్ణ యాదవ్, షబ్బీర్ ఆహ్మద్, సురేష్ రాజు, సునీత వర్మ, గునవర్మ, పట్టుపోగుల ఆదినారాయణ, రమణ, వెంకటేశ్వర రావు, నాగేశ్వర రావు, తోట రామయ్య, రెడ్డి కృష్ణ, వాణి, టిడిపి నేతలు టి.లక్ష్మి నారాయణ, ఎస్వీ రమణ, షామీర్ బాష, నాగినేని నాగేశ్వర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో గృహ నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలి

రాయచోటి, ఆగస్టు 29, ప్రభాతవార్త:

గృహ నిర్మాణ పథకంలో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాన్ని అధిగమించి రాష్ట్ర స్థాయిలో జిల్లాకు మంచి గుర్తింపు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి గృహ నిర్మాణ శాఖాధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీసీ హాలులో పేదలకు గృహ నిర్మాణ పథకంలో భాగంగా జిల్లాలో ప్రభుత్వం చేపట్టిన గృహ నిర్మాణ పనుల పురోగతిపై సబ్ కలెక్టర్లు, ఆర్డీవో, డీఎల్డీఓలు, మండల ప్రత్యేక అధికారులు, లేఅవుట్ ఎస్ఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఈఈలు, డీఈలు, మున్సిపల్ కమిషనర్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వార్డు అమినిటీస్ సెక్రటరీలు, డీఆర్డీఏ డ్రామా ఆర్‌డబ్ల్యూఎస్ విద్యుత్తు తదితర సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి ప్రసంగించారు. వారికి క్షేత్రస్థాయిలో గృహ నిర్మాణాలు చేపట్టేందుకు లబ్ధిదారులకు అవగాహన కల్పించి త్వరగా నిర్మించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో జేసీ ఆదర్శ రాజేంద్రన్, సబ్ కలెక్టర్లు మేఘ స్వరూప్, నైదియాదేవి, ఆర్డీవో రంగస్వామి, హౌసింగ్ పీడీ శివయ్య, డీఆర్డీఏ పీడీ సత్యనారాయణ, మండల స్పెషల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, హౌసింగ్ ఈఈలు, డీఈలు, ఏఈలు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, డ్వామా, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్తు శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీసాయి ఇంజినీరింగ్ కళాశాలలో క్రీడా పురస్కారాల ప్రదానోత్సవం

రాయచోటి, ఆగస్టు 29, ప్రభాతవార్త:

అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా పరిసర పట్టణ గ్రామీణ ప్రాంతాల నుంచి విద్యార్థులు స్పోర్ట్స్ మరియు గేమ్స్ నందు ఆసక్తి కనబరిచి విద్యతో పాటు శారీరక మరియు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యాశాఖాధికారి శివప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి క్రీడాధికారులు, శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా.సుధాకర్‌రెడ్డి, ప్రిన్సిపల్ డా.బాలాజీ, వివిధ విభాగ అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంస్కారాన్ని నేర్పేభాష తెలుగుభాష

బద్వేలు, ఆగస్టు 29 (ప్రభాతవార్త):

సంస్కారాన్ని నేర్పే భాష తెలుగు భాష అని వీరారెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. వెంకట సుబ్బారెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక వీరారెడ్డి కళాశాలలో, జాతీయ క్రీడా దినోత్సవం మరియు తెలుగుభాష దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలుగు భాష కమ్మనైన భాష అని పాశ్చాత్యులు తెలుగును ఇటాలియన్ ఆఫ్ద ఈస్ట్ అని అన్నారని తెలుగులో మాట్లాడితే అమ్మతో మాట్లాడినట్లు ఉంటుందన్నారు. ఎస్కేపీ కళాశాల ప్రిన్సిపాల్ బసవయ్య మాట్లాడుతూ తెలుగు భాష క్రీస్తు పూర్వ నుంచి త్రిలింగ దేశంలో వర్ధిల్లుతుందని, నన్నయ్య దగ్గర నుంచి చిన్నయ్య సూచి వరకు తెలుగు భాష తియ్యదనాన్ని తెలుగు వారికి అందించారని తెలిపారు. లోగే ఒలంపిక్స్‌లో భారత జాతీయ క్రీడ అయిన హాకీలో 1928, 1932, 1936వ సంవత్సరంలో బంగారు పతకం కైవసం చేసుకోవడం ధ్యాన్‌చంద్‌కే సాధ్యమైందని వివరించారు. ఈ కార్యక్రమంలో బిఈడీ కళాశాల ప్రిన్సిపాల్ శ్యాం సుందర్, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలు దొరస్వామి నాయక్, ఈశ్వరయ్య, మహేష్, ఫిజికల్ డైరెక్టర్ ఆదినారాయణరెడ్డి, జి.శ్రీనివాసులు, బాలయ్య, కశాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

హిందూ సమాజమే ముఖ్యం : విశ్వ హిందూ పరిషత్

వీరబల్లి, ఆగష్టు29, ప్రభాతవార్త :

విశ్వహిందూ పరిషత్ స్థాపించి 60 సంవత్సరాలు నిండిన సందర్భంగా షష్టిపూర్తి ఉత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం మంచి శుభపరిణామమని విఆర్‌డియస్ సురేంద్రా రెడ్డి తెలిపారు. గురువారం వీరబల్లి హరి హరాదుల దేవాలయంలో హిందూ భక్తులతో ఆత్మీయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో విహెచ్‌పి సభ్యులు ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా విశ్వహిందూ పరిషత్ కార్యక్రమాలు గురించి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మండలంలోనూ ఆత్మీయ సమావేశాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. హిందూ బంధువులందరూ రాజకీయాలకు అతీతంగా విశ్వహిందూ పరిషత్ షష్టిపూర్తి ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు ప్రభాకర్, శ్రీనివాసులు నాయుడు, పెంచల్ రెడ్డి, జయశింహ ప్రసాద్, రెడ్డి ప్రసాద్, భాస్కర్ రెడ్డి, ఆంజనేయులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీజినల్ వ్యాధులపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

పీలేరు, ఆగస్టు 29 ప్రభాతవార్తః

నియోజకవర్గంలోని వాల్మీకిపురం మండలంలోని నగిరిమడుగు పీహెచ్సీ పరిధిలోని వాల్మీకిపురం పట్టణంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులకు హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, టీబీ పర్యవేక్షకులు నాగిరెడ్డిలు డాక్టర్ కీర్తి అధ్యక్షతన గురువారం కాలనుగుణంగా వచ్చు వ్యాధులపై అవగాహన కల్పించారు. దోమల ద్వారా వ్యాప్తి చెందు వ్యాధులు మలేరియా, ఫైలేరియా, డెంగీ, చికెన్గున్యా, మెదడువాపు వ్యాధి, జ్వరాలుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈఐదు రకాల జ్వరాలు ప్రజారోగ్యానికి ప్రమాదం ఇటీవలె ప్రభుత్వం మలేరియా వ్యాధిని నోటిఫైయబల్ డిసీస్గా గుర్తించింది. తీవ్ర జ్వరం, చలి, తలనొప్పి, నీరసం, వాంతులు, శరీరంపై దద్దులు, రక్తకణాల సంఖ్య తగ్గిపోవడం, కీళ్ల నొప్పులువంటి లక్షణాలును బట్టి రక్తపరీక్షలు చేయించుకుని సకాలంలో చికిత్స పొందితే ప్రాణాపాయం ఉండదు. నీరు ద్వారా వ్యాప్తి చెందు వ్యాధులు టైఫాయిడ్, డయేరియా, కామెర్లు, డిసెంట్రీ వ్యాధులుపై అవగాహన కల్పించారు. చేతుల శుభ్రతలోని ఆరు దశలు చేసి చూపించి విద్యార్థుల చేత చేయించారు. ఈకార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కల్పన, పర్యవేక్షకులు మురళి, పావని, ఆరోగ్య కర్యాకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగుభాషా దినోత్సవ వేడుకలు

పులివెందుల రూరల్, ఆగస్టు 29, ప్రభాతవార్త ఃి

పులివెందులలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో తెలుగు విభాగం ఆధ్వర్యంలో గురువారం తెలుగుభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ బి.శ్రీనివాసులు మాట్లాడుతూ మాతృభాషపై మమకారం పెంచుకోవాలని, మన భావాలని సరళంగా మన మాతృభాషలోనే మాట్లాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ప్రభుత్వోన్నత పాఠశాల ఉపాధ్యాయులు కె.సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ తెలుగుసాహిత్య కవులు తెలుగు భాషాభివృద్ధికై ఎన్నో ప్రక్రియల రూపంలో కృషి చేశారని తెలిపారు. గిడుగు రామ్మూర్తి పంతులు కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు వ్యాసరచన, వక్తృత్వం, పద్యపఠనం, తదితర పోటీలు నిర్వహించి విజేతలైన వారికి బహుమతులు అందించారు. కళాశాల సిబ్బంది అతిథులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సుధీర, పీఆర్వో బాల నారాయణ, తెలుగు విభాగాధిపతి డాక్టర్ కె.విజయలక్ష్మి, డాక్టర్ యు.శ్రీనీత, డాక్టర్ సుగుణమ్మ, డాక్టర్ రాధిక, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగుభాషా దినోత్సవ వేడుకలు

వేంపల్లె, ఆగస్టు 29, ప్రభాతవార్త ఃి

వేంపల్లెలోని నారాయణ ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో గురువారం తెలుగుభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలుగు భాషా వ్యవహారిక పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల బృందం ఉపన్యాసాలు, ప్రదర్శనలు, సాంప్రదాయ దుస్తుల్లో కనిపించి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి 20సూత్రాల అమలు కమిటి మాజీ చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి, వేముల మండల టీడీపీ ఇన్ఛార్జి పేర్ల పార్థసారథిరెడ్డి, కరస్పాండెంట్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ధ్యాన్చంద్ స్ఫూర్తితో క్రీడల్లో రాణించాలి

వేంపల్లె, ఆగస్టు 29, ప్రభాతవార్త ఃి

భారత క్రీడా దిగ్గజం ధ్యాన్చంద్ స్ఫూర్తితో క్రీడల్లో రాణించాలని వేంపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యోగాంజనేయులు అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఎంపీడీవో దివిజ సంపతితో కలిసి షటిల్ బ్యాట్మింటన్ పోటీలు ఆయన ప్రారంభించారు. వ్యాయామ విభాగం అధికారి డాక్టర్ బాలకొండ గంగాధర్, ఫిజికల్ డైరెక్టరు తేజేంద్రలు మాట్లాడుతూ ధ్యాన్చంద్ జన్మదినాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా క్రీడా దినోత్సవం నిర్వహిస్తారని, తమ కళాశాలలో దాదాపు 100మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారన్నారు. అలాగే అధ్యాపకులు కూడా ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని విజయవంతం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ మల్లికార్జునరెడ్డి, పంచాయతీ ఈవో సుబ్బారెడ్డి, అధాయపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రాల్లో ఎరువుల కొరత లేకుండా చూడాలి

కొండాపురం, ఆగస్టు 29, ప్రభాతవార్త ఃి

కొండాపురం మండలంలోని రైతు సేవా కేంద్రాల్లో ఎరువుల కొరత లేకుండా చూడాలని మండల వ్యవసాయాధికారి ఎ.వి.రామాంజులరెడ్డి తెలిపారు. మండలంలోని టి.కోడూరు, ఎర్రగుడి, ఎస్.కొత్తపల్లె రైతు సేవా కేంద్రాలను ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల్లో ఉన్న ఎరువులను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే టి.కోడూరు గోదాములో స్టాక్స్ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రైతులందరు సాగుచేసిన పంటలను తప్పకుండా ఈపంటలో నమోదు చేయించాలన్నారు. ఈయన వెంట వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగు భాషా దినోత్సవం ప్రతి పాఠశాలలో నిర్వహించాలి

కడప వైద్యవిభాగం, ఆగస్టు 29, ప్రభాతవార్త:

తెలుగు భాషా ప్రేమికుడు తెలుగు భాషను ఆదరించే గిడుగు రామ్మూర్తి అని ఆయన జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నామని ప్రతి పాఠశాలలో గిడుగు జయంతి తెలుగు భాషా దినోత్సవం నిర్వహించాలని యుఎంఎఫ్ నాయకులు రఫీ ఖాన్ బీఏ అన్నారు. గురువారం గిడుగు జయంతి సందర్భంగా వారి కార్యాలయంలో గిడుగు తెలుగు తల్లి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రాయల్ కరీం సేవా సమితి వ్యవస్థాపకులు రాయల్ అబ్దుల్ షేక్ కరీముల్లా, ఎస్ఎం బాషా, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన కమిటి ఎన్నిక

బద్వేలుఅర్బన్, ఆగస్టు 29 (ప్రభాతవార్త):

భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గురువారం బీజేపీ రాష్ట్ర, జిల్లా పార్టీ ఆదేశాల మేరకు అసెంబ్లీ కన్వీనర్ భాస్కర్రెడ్డి ఆధ్వర్యంలో బద్వేలు అర్బన్, బద్వేలు రూరల్, గోపవరం, అట్లూరు మండలాలలో కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించి అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురించి చర్చించారు. తదుపరి మండలాల వారీగా సభ్యత్వ నమోదు ప్రముఖులను నియమించినట్లు వారు తెలిపారు. బద్వేలు అర్బన్ సభ్యత్వ ప్రముఖ్గా దర్మిశెట్టి వెంకటసుబ్బయ్య, కటారు రామయ్య, ధర్మిశెట్టి వెంకటరమణ, బద్వేలు రూరల్ సభ్యత్వ ప్రముఖ్గా నాగిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, డి.నాగార్జున, సుధాకర్రెడ్డి, అట్లూరు తిరుపాల్, సహ ప్రముఖ్లుగా ఆంజనేయులు, వేణుగోపాల్, గోపవరం సభ్యత్వ ప్రముఖ్గా మల్లెం కొండ రాజు, సహప్రముఖ్లు గా వనంనరసింహులు,కలువాయి సుధాకర్రెడ్డిలను నియమించినట్లు వారు తెలిపారు. ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు కై పాటుపడాలన్నారు.

శ్రావణమాసంలో శ్రీవారికి విశేష పూజలు

బద్వేలుఅర్బన్, ఆగస్టు 29 (ప్రభాతవార్త):

శ్రావణమాసం పురస్కరించుకుని నెల్లూరు రోడ్డులోని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ పూజారి రమేష్శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి తెల్లవారుజామునుంచే వివిధ రకాల ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించారు. ఆలయ అభివృద్ధికి సహకరించిన శాశ్వత ఉభయదారులు అయిన పత్తితెక్స్టోరియం యజమాని పత్తి వెంకటనరసింహారావు, సతీమణి వరలక్ష్మి, దర్శి సుమన్ గుప్తా సతీమణి అనీలా, శ్రీ సాయివెంకటేశ్వర ట్రేడర్స్ పత్తిరాజాగారి క్రిష్ణమూర్తి, సతీమణి కళావతి, బ్రహ్మదేవుని ఎర్రంరెడ్డి సతీమణి మనీషా, మల్లేముల వెంకట సుబ్బారావు, సతీమణి రాజేశ్వరి కుటుంబ సభ్యులకు ఆలయ ట్రస్ట్బోర్డు చైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఈవో, ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో స్వామివారి సన్నిధిలో పలువురు ఉభయదారులకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి వస్త్రంతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను పలువురికి అందజేశారు.

మెగా లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

లక్కిరెడ్డిపల్లె,ఆగష్టు 29,ప్రభాతవార్త:

సెప్టెంబర్ 14న జరిగే మేఘాల్లో ఖాదాలతో సద్వినియోగం చేసుకోవాలని అక్కిరెడ్డిపల్లె జూనియర్ సివిల్ జడ్జ్ ఫైజునిసా పేర్కొన్నారు గురువారం స్థానిక లక్కిరెడ్డిపల్లె కోర్టు నందు లక్కిరెడ్డిపల్లె కోర్టు పరిధిలోని పోలీస్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు నిర్వహించారు.ఈ సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి ఫైజునిస మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని తెలిపారు.కక్షదారులు రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకునేటట్లు చూడాలని పోలీస్ సిబ్బందికి సూచించారు.ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు న్యాయశాఖ కృషి చేస్తున్నదని,అందులో భాగంగానే లోక్ అదాలత్లు నిర్వహించి కేసులు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.వాది,ప్రతివాదులు కాలయాపన చేయకుండా రాజీ ద్వారా కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు.రాజీ పడదగిన క్రిమినల్ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె సిసి కొండారెడ్డి,ఎస్సైలు పోలీసు సిబ్బంది,కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయంలో తెలుగు భాషా దినోత్సవం..

కడప కార్పొరేషన్, ఆగస్టు 29, ప్రభాతవార్త:

తెలుగు కవి గిడుగు వెంకట రామమూర్తి జయంతిని ప్రతి ఏటా ఆగస్టు 29న తెలుగు భాషా దినోత్సవం జరుపుకుంటున్నామని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి అమీరుద్దీన్ అన్నారు. గురువారం కడపలో జిల్లా కేంద్ర గ్రంథాలయంలో గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ పవన్కుమార్ అసిస్టెంట్ లైబ్రేరియన్ నాదెండ్ల బాబ్జీ, లైబ్రేరియన్ సుబ్రమణ్యం, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయ సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ రాజకుమార్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసాచారి, పాఠకులు పాల్గొన్నారు.

తెలుగు భాష ప్రతిష్టను బతికించుకుందాం..

తంబళ్లపల్లె, ఆగస్టు 29, ప్రభాతవార్త:

దేశ భాషలందు తెలుగు లెస్స అనే పెద్దల నానుడితో మన పూర్వీకుల సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని మోడల్ స్కూలు ప్రిన్సిపల్ హేమంత్కుమార్ విద్యార్థులకు సూచించారు. గురువారం మోడల్ స్కూలులో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తెలుగు భాష ప్రతిష్టను ఇనుమడింపజేసిన నాయకుల చిత్రపటాలకు హైస్కూలు కమిటీ ఛైర్మన్ వాణీశ్రీ, ప్రిన్సిపల్ హేమంత్కుమార్ పూజలు నిర్వహించి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మన తెలుగు సంప్రదాయ కళలు, చెక్కబజనలు, కోలాటాలతో పాటు క్రీడలను గుర్తు తెచ్చుకొని నేటి తరానికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు చెక్కభజనలు, కోలాటాలతో అలరించారు. ఈ కళలు ప్రదర్శించిన విద్యార్థినీ విద్యార్థులను వారు అభినందించి ప్రశంసలతో ముంచెత్తారు.

వైసీపీకి కుల అహంకారతోనే ప్రతిపక్ష హోదా రాకుండా చేసింది

బద్వేలు అర్బన్, ఆగస్టు29 (ప్రభాతవార్త):

వైసీపీకి కుల అంకారంతోనే ప్రతిపక్ష హోదా కూడా రాకుండా చేసిందని సీపీఎం జిల్లా కార్యదర్శి జి.చం ద్రశేఖర్ పేర్కొన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో గురువారం స్థానిక సుందరయ్య భవనంలో శాస్త్రియ రాజకీయ శిక్షణా తర గతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై చంద్రశేఖర్ మాట్లా డుతూ 2014 బీజేపీఅధికారంలోకి వచ్చినప్పటి నుంచి దేశంలో మైపా ర్టీలు, దళితులపై దాడులు అధికమాయ్యయని ఆరోపించారు. బీజేపీకి రాజకీయంగా ప్రతిపక్ష నేత కాం గ్రెస్ అయినప్పటికీ సైద్దాంతిక ప్రత్యర్థులు వామపక్షాలే అన్నారు. జిల్లాలలోని జడ్హెచ్డీసీ భూములు సుమారు 10 వేల ఎకరాలు అగ్రవర్ణాలవారు కబ్జా చేసి వారి ఆధీనంలో పెట్టుకునిఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని గోపవరం, బద్వేలు, పోరుమామిళ్ల మండలాలలో జరిగిన భూ ఆఆక్రమణలపై కలెక్టర్ విచారణ జరపాలన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

జీవితానికి వెలుగు తెలుగు

బద్వేలు, ఆగస్టు29 (ప్రభాతవార్త):

మానవ జీవితాలకు వెలుగు మాతృభాష తెలుగు అని గురువారం బద్వేలులోమాతృభాష దినోత్సవం నిర్వహించారు. తెలుగుభాష వికాస ఉద్యమం, మొల్ల సాహితీపీఠం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత హనుమంతరావు మాట్లాడుతూ తెలుగుభాష గొప్పతనం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో బద్వేలు తహశీల్దారు ఉదయభాస్కర్రాజు, ఎంపీడీవో రామక్రిష్ణయ్య, అష్టావధాని శివశ్రీశర్మ, ప్రధానోపాధ్యాయులు జి.వి.సుబ్బారెడ్డి, ఎస్ఐ సత్యనారాయణ, విశ్రాంత ఉద్యోగులు మీనాక్షిరెడ్డి, కత్తిబ్రహ్మయ్య, పట్టన అభివృద్ధి కమిటి ప్రతినిధులు నానబాల వెంకటేశ్వర్లు, గురుమూర్తి, పెద్దిరెడ్డి సతీష్రెడ్డి, సుబ్బాచారి తదితరులు పాల్గొని గిడుగురామ్మూర్తి సేవలను కొనియాడారు.

బీసీజీ టీకాతో క్షయ వ్యాధికి అడ్డుకట్ట

లక్కిరెడ్డిపల్లె,ఆగష్టు 29,ప్రభాతవార్త:

బీజీసి టీకా తీసుకోవడం వల్ల క్షయ వ్యాధి రాకుండా అడ్డుకట్ట వేయవచ్చని అన్నమయ్య జిల్లా అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ శైలజ పేర్కొన్నారు.గురువారం ప్రభుత్వ ఆసుపత్రుల క్షయ వ్యాధిగ్రస్తులకు గల్ల పరీక్ష నిర్వహించారు అనంతరం బాట మాదిగ పల్లి పలు గ్రామలలో బీసీజీ టీకా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అడిషనల్ డిఎంహెచ్వో శైలజ మాట్లాడుతూ క్షయ వ్యాధి రాకుండా అర్హులైన ప్రతి ఒక్కరూ బీసీజీ టీకాలు వేసుకోవాలన్నారు.ఈ టీకా వేసుకోవడం వలన రోగ నిరోధక శక్తి పెరిగి క్షయ వ్యాధి రాకుండా అడ్డుకట్ట వేయవచ్చన్నారు.60 సంవత్సరాలు పైబడిన వారు,ధూమపానం,మద్యపానం చేసే వారు, క్షయ వ్యాధి బారినపడి కోలుకున్నవారు,వారి కుటుంబ సభ్యులు సైతం టీకా వేసుకోవచ్చని సూచించారు. గురువారం మండల వ్యాప్తంగా 100 మందికి బీసీజీ టీకా వేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ ధరణి కుమార్ జీవన్,మధు ఎం పి హెచ్ ఎస్ శ్రీనివాసులు,సైపర్వైజర్ వెంకట సుబ్బయ్య ,టీవీ సూపర్వైజర్ హరి,ఏఎన్ఎం పుష్పలత ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది ప్రలు పాల్గొన్నారు.

అమ్మో రైల్వే కోడూరా?బదిలీ పై రానుంటున్న ఉద్యోగస్తులు

రైల్వేకోడూరు,ఆగష్టు 29,ప్రభాతవార్త:

ఇటీవల రైల్వేకోడూరు మండలానికి బదిలీపై ఏ అధికారులు రైల్వేకోడూరుకి రావాలంటే భయపడుతున్నారు అని మండలంలో ప్రచారం ఊపు అందుకుంది. ముఖ్యంగా ఉమ్మడి ప్రభుత్వం వచ్చిన నేపథ్యంలో బదిలీపై అధికారులు రైల్వే కోడూరు ప్రాంతానికి రాలేక విముక్కుత చూపుతున్నారని తెలిసింది. అయితే ఈ ప్రాంతం నందు మూడు వర్గాలు పనిచేస్తున్నాయని ఏ ఒక్కరికి అనుకూలంగా పనిచేస్తే మరో వర్గానికి చెడ్డ అవుతారన్న అనుమానాలు రైల్వేకోడూరు ప్రాంతంలో కొంతమంది అధికారులు ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు. రైల్వేకోడూరు ప్రాంతానికి రావాలంటే చాలా మంది అధికారులు రాకుండా వేరే ప్రాంతాలకు వెళ్ళిపోతున్నారని ప్రచారం.కాగా రైల్వేకోడూరు తాసిల్దార్ కార్యాలయంలో కొన్ని వారాలుగా రాకుండా ఉండడానికి కారణం ఇది ఒకటేనని ప్రచారం రూపొందుకుంది.ఇటీవల ఎన్నికలలో విధులు నిర్వహించిన రెవెన్యూ మరియు సంబంధిత సిబ్బంది ఎన్నికల డబ్బులు రాకపోవడంతో అటువంటి సమస్యల ద్వారా వేరే అధికారికి చేటు తెచ్చే అవకాశం ఉందని అధికారులు రాకుండా పోవడం విశేషం దీనిపై జిల్లా ఉన్నత అధికారులు కూడా చొరవచూపితే ఖాళీలను హర్తీ చేయవచ్చని ఊహాగానాలు ఉన్నాయి. రైల్వేకోడూరు ప్రాంతంలో మూడు వర్గాలు పనిచేయడం అధికారులకు మింగుడు పడడం విషయం,ఇప్పటికైనా సంబంధిత అధికారులను నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రజలు కోరుకుంటున్నారు.

జమ్మలమడుగు ఉపాధ్యాయుడికి జాతీయ సాహితీ పురస్కారం ప్రదానం

జమ్మలమడుగు, ఆగస్టు 29, ప్రభాతవార్త:

జమ్మలమడుగు పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు డా.సత్తెనపల్లి బాబు రాసిన వీరశైవ సాహిత్యం – సామాజిక దృక్పథం అన్న పుస్తకం జాతీయసాహితీ పురస్కారానికి ఎంపికైంది. గురువారం విజయవాడలో జరిగిన గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి వేడుకల సందర్భంగా ఆయన మునిమనవరాలు, గిడుగు ఫౌండేషన్ అధ్యక్షురాలు గిడుగు క్రాంతికృష్ణ చేతుల మీదుగా డా.బాబుకు పురస్కారం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు టీడీ జనార్దన్ మాట్లాడుతూ తెలుగు భాషా పరిరక్షణ కోసం నవ్యాంధ్ర రచయితల సంఘం చేస్తున్న కృషి అమోఘమైందని కొనియాడారు. జమ్మలమడుగు ఉపాధ్యాయుడు రాసిన పుస్తకానికి జాతీయ సాహితీ పురస్కారం లభించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వ్యాధుల నివారణకు పారిశుద్ధ్యంపై దృష్టి

తంబళ్లపల్లె, ఆగస్టు 29, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో ఈ మధ్య కాలంలో డెంగీ జ్వరాలతో పాటు పలు రకాల అంటువ్యాధులు సోకుతున్నాయని కార్యదర్శులు పంచాయతీల పరిధిలో పారిశుద్ధ్యంపై దృష్టి సారించేలా చర్యలు చేపట్టాలని మండల స్పెషలాఫీసర్ నాగరాజు ఎంపీడీవో సురేంద్రనాథ్కు సూచించారు. గురువారం ఆయన తంబళ్లపల్లెన్న మండలంలో పర్యటించి ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో సమీక్షించి డెంగీ, తదితర అంటువ్యాధులపై సంబంధిత అధికారులు, సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. అనంతరం ఈనెల 31వ తేదీనే పింఛన్లు లబ్ధిదారులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈయన వెంట ఎంపీవో అంజనప్ప, ఈసీ రామన్న, ఎంపీ సుజాత తదితరులున్నారు.

ఈ పంట నమోదును పరిశీలన

పెండ్లిమర్రి, ఆగస్టు 29, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలం మిట్టమీదపల్లె గ్రామంలో రైతు పిచ్చిరెడ్డి సాగు చేసిన పత్తి మరియు సజ్జ పంటల నమోదు కార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయాధికారి నాగేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు తాము సాగు చేసిన పంటలను తప్పనిసరిగా ఈ పంట నమోదు చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ పంట నమోదు చేసుకోవడం వలన క్రాప్ ఇన్సూరెన్స్ సున్నా వడ్డీ పంట రుణాలు వర్తిస్తాయని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి జీపీ ఓబులేసు రైతులు పాల్గొన్నారు.

రామాపురం వైన్షాపులో చోరీ

రామాపురం, ఆగస్టు 29, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన రామాపురం వైన్ షాపులో బుధవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు రూ.1,88,600 నగదుతో పాటు నగదు పెట్టెను కూడా తీసుకెళ్లినట్లు వైన్ షాపు సూపర్వైజర్ అగణాని జగన్నాథ్ గురువారం రామాపురం పోలీసుకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వెంకట సుధాకర్రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బుధవారం అర్ధరాత్రి సమయంలో వైన్షాప్ పైకప్పులోని రేకులను కత్తిరించి కిందికి దిగి చోరీ చేసినట్లు గుర్తించామన్నారు. చోరీ జరిగిన సంఘటన స్థలానికి తన సిబ్బందితో వెళ్లి పరిసరాలను పరిశీలించామన్నారు.

రైతులకు అందుబాటులో యూరియా

దువ్వూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త:

మండల పరిధిలోని 15రైతు సేవాకేంద్రాలలో గురువారం రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచినట్లు మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి తెలిపారు. ఇటివల కేసీ కాలువకు, తెలుగు గంగకు నీరు రావడంతో మండలంలో ఎక్కువగా వరి పంటనుసాగు చేస్తున్నారు. దీంతో ఎక్కువ విస్తీర్ణంలో వరి పంట సాగు అవ్వడంతో రైతులకు యూరియా దొరకకపోవడంతో డిమాండ్ ఏర్పడింది. ఈ విశయాన్ని పత్రికలల్లో వార్తలు రావడంతో జిల్లా వ్యవసాయ అధికారులతో చర్చించి 15రైతు సేవా కేంద్రాల్లో 165టన్నుల యూనియాను అందుబాటులో ఉంచామన్నారు.సుమారు 3000బస్తాల యూరియా ప్రస్తుతం రైతు సేవా కేంద్రాల్లో ఉందని ప్రతి రైతుకు 5బస్తాలు ఇచ్చే విధంగా వ్యవసాయ సహాయకులకు ఆదేశాలుజారీ చేశామన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన 267రూపాయలు చెల్లించి యూరియా రైతులు కొనుగోలు చేయవచ్చన్నారు. అలాగే మండలంలోని ప్రైవేటు దుకాణాలకు కూడ గురు, శుక్ర వారాల్లో సుమారు 200టన్నుల యూరియా వస్తుందని అందువల్ల రైతులకు ఇక ముందు ఎటువంటి యూరియ కొరత ఉండదన్నారు. గురువారం పలు రైతు సేవా కేంద్రాలను పరిశీలించి యూరియా పంపిణీని పర్యవేక్షించారు.

దళిత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 29, ప్రభాతవార్త:

దళిత అభ్యున్నతి కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని మాల మహానాడు(రామాజి ఇమ్మానుయేల్ వర్గం) రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లపాక వినోద్ కుమార్ తెలిపారు. గురువారం స్థానిక ప్రెస్క్లబ్లో ఆయన అధ్యక్షతన మాలమహానాడు (రామాజి ఇమ్మానుయేల్ వర్గం) ప్రొద్దుటూరు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు దళితుల పట్ల వివక్షను వీడాలని. దళితులసై దాడులు ఆపాలని డిమాండ్ చేశారు. దళితుల కుటుంబాలకు 2ఎకరాల భూమిని అందించాలని కోరారు. మాల మహానాడు(రామాజి ఇమ్మానుయేల్ వర్గం) దళితుల హక్కుల కోసం పోరాటం చేయడంతో పాటు, దళితుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వివరించారు. అనంతరం ప్రొద్దుటూరు నియోజకవర్గ అధ్యక్షునిగా డేగల జకరయ్య, మహిళా అధ్యక్షురాలుగా ఉమా, రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా ఉల్లి కిరణ్కుమార్, రాయలసీమ అధ్యక్షులుగా మేకల ఓబులేసు, రాయలసీమ సోషల్ మీడియా అధ్యక్షులుగా కుమార్లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు(రామాజి ఇమ్మానుయేల్ వర్గం) రాష్ట్ర కార్యదర్శి సాగర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటరమణ, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యేసోబు, జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానంపై అవగాహన

ప్రొద్దుటూరు అర్బన్, ఆగస్టు 29, ప్రభాతవార్త:

జిన్నా రోడ్డులోని ఉర్దూ మున్సిపల్ హైస్కూల్లో గురువారం కడప జిల్లా అంధత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో నేత్రదాన పక్ష ఉత్సవాలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆప్తాల్మిక్ అధికారి కేజే రఘురామిరెడ్డి అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగముగా 10వ తరగతి విద్యార్థులు సుమారు 60మందికి నేత్రదానం అవగాహణ గురించి లిఖిత పరీక్షలు చేశారు. ఈ సంధర్భంగా డాక్టర్ శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ శరీరంలోని అన్ని అవయవాలు కంటే కన్ను చాలా ప్రధానం అని, అన్ని దానాల కంటే నేత్రదానం చాలా గొప్పదని, కావున ప్రతి ఒక్కరూ మరణించి 6గంటల లోపు మన కంటిలోని నల్లగుడ్డు పొరని దానం చేసినట్లు అయితే పూర్తి అంధత్వంతో బాధపడే వారికి ఎంతో మందికి చూపు ప్రసాదించవచ్చని తెలిపారు. ఇలాంటి అవగాహణ కార్యక్రమాలు పెద్దఎత్తున అన్ని ప్రాంతాల్లో చేపట్టాలని రఘురామిరె

దశదిన ఖర్మకాండలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

చిన్నమండెం, ఆగస్టు 29, ప్రభాతవార్త :

మండలంలోని దిగువగొట్టివీడు గ్రామ వైఎస్‌ఆర్‌సిపి నాయకుడు, సర్పంచ్ రాజమ్మ భర్త పుల్లగూర వెంకటరమణ గ్రామానికి చేసిన ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి వుంటాయని వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. దిగువగొట్టివీడు నందు గురువారం జరిగిన పుల్లగూర వెంకటరమణ దశదిన ఖర్మఖాండ కార్యక్రమంలో జడ్పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. వెంకటరమణ సమాధి వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. వారి కుటుంబానికి వైఎస్ఆర్ పార్టీ ఎల్లవేళలా తోడుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి నాయకులు కలం బెల్ల రమణ, వెంకటనారాయణ, విశ్వనాథరెడ్డి, కత్తి ఆంజినేయులు, మోహన్‌రెడ్డి, మల్‌రెడ్డి, పెద్దన్న, సోషియల్ మీడియా షమీర్, లోకేష్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఐటీలో ఎంబీఏ విద్యార్థులకు ఉచిత ఓరియంటేషన్ ప్రోగ్రాం

ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 29, ప్రభాతవార్త:

సాయి రాజేశ్వరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినరింగ్ కళాశాలలో గురువారం నూతనంగా ఎంబీఏ కోర్సులో ప్రవేశం పొందిన విద్యార్థినీ విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపల్ డా.పాండురంగన్ రవి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కడప వైవీయూ బిజినెస్ మేనేజ్‌మెంట్ డిపార్టుమెంట్ ప్రొఫెసర్ డా.సుబ్బరాయుడు రావడం జరిగిందని ఎంబీఏ హెచ్ఓడీ షబానాబి తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి సుబ్బరాయుడు మాట్లాడుతూ ఎస్ఆర్ఐటీ కళాశాలను ఎంపిక చేసుకోవడం చాలా మంచి నిర్ణయమన్నారు. ఇంజినీరింగ్ కోర్సులతో పాటు ఎస్ఆర్ఐటీ మేనేజ్‌మెంట్ వారు ప్రత్యేక దృష్టికి పెడుతున్నారని తెలిపారు. చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి మాట్లాడుతూ జీవితంలో ఉన్నతంగా ఎదగాలంటే చదువు మీద శ్రద్ధ పెట్టి మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఎంబీఏ హెచ్ఓడీ మాట్లాడుతూ ప్రిన్సిపల్ మేనేజ్‌మెంట్ సహకారంతో అనేక కంపెనీలు ప్లేస్‌మెంట్ నిర్వహించడం ద్వారా 80 నుంచి 90 శాతం ఎంబీఏ విద్యార్థులు ఉద్యోగాలు సాధించారన్నారు. వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి, నూతన విద్యార్థులకు ఆహ్వానం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వరరెడ్డి, హెచ్ఓడీలు, అధ్యాపకులు, ఎంబీఏ సీనియర్ విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనెల 31న ఎన్టీఆర్ సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ

కలికిరి, ఆగస్టు 29, ప్రభాతవార్త:

మండలంలోని 14 పంచాయతీల్లో ఈనెల 31వ తేదీ శనివారం ఉదయం 6 నుంచే ఎన్టీఆర్ సామాజిక భద్రతా పింఛను పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందితో పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీడీవో గంగయ్య తెలిపారు. పింఛన్ల పంపిణీ అవకాశాలను లబ్ధిదారులు ఇంటి వద్దే ఉండి పింఛన్లు పొందాలని ఆయన పేర్కొన్నారు.

ఘనంగా మాతృభాష దినోత్సవం

రామాపురం, ఆగస్టు 29, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మోడల్ స్కూలు, కస్తూర్బా బాలికల పాఠశాలలో గురువారం మాతృభాష దినోత్సవం సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఎన్.శ్యామలాదేవి తెలిపారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు రాఘవేంద్రారెడ్డి, శివలీల, చంద్రసేన మాట్లాడుతూ గిడుగు రామమూర్తి పంతులు జన్మదినాన్ని మాతృభాష దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. తెలుగు భాష యొక్క గొప్పదనాన్ని మాతృభాషను కాపాడుకునేందుకు చేయాల్సిన కార్యక్రమాల గురించి విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టండి

రామాపురం, ఆగస్టు 29, ప్రభాతవార్త:

వర్షాధారం కింద సాగు చేసిన వేరుశనగ పంటను బెట్ట నుంచి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు వీరయ్య అంకయ్యలు రైతులకు సూచనలు చేశారు. మండలంలోని బండపల్లె పంచాయతీ వెంకట్‌రెడ్డి గారిపల్లె రైతు సేవా కేంద్రం పరిధిలోని మనోహర్ అనే రైతు వేరుశనగ పంటను గురువారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వర్షాభావ పరిస్థితుల్లో బెట్టకు పంట తట్టుకోవడానికి యూరియా 20 గ్రాములు ఒ లీటరు నీటికి లేదా మల్టీకే 5 గ్రాములు ఒక లీటరు నీటికి లేదా 19:19:19 ఐదు గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. తద్వారా వేరుశనగ పంట బట్ట నుంచి కోలుకొని ఆరోగ్యంగా ఉంటుందన్నారు. వారి వెంట కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త అశోక్‌కుమార్, డా.మాధవి, లక్కిరెడ్డిపల్లె ఏడీఏ జయరాణి, మండల వ్యవసాయాధికారి నాగరాణి, ఎంపీ ఈవో మార్జాన్ రైతులు పాల్గొన్నారు.

మదనపల్లె అభివృద్ధికి సహకరించండి

మదనపల్లె, ఆగస్టు 29 ప్రభాతవార్త :

మదనపల్లె నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలంటూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కలసి కోరారు. గురువారం అమరావతిలో సిఎంను ఎమ్మెల్యే కలసి నిధుల కోసం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మదనపల్లె చుట్టూ బైపాస్ రింగ్‌రోడ్డు, పేదలకు పక్కాఇళ్ళు మంజూరుకు విన్నవించినట్లు తెలిపారు. అదేవిధంగా రోడ్లు, కల్వర్టుల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రితో పాటు మంత్రులు సహకరించాలని కోరారు. అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె రెవెన్యూ డివిజన్ కేంద్రం పెద్దది కావడంతో అభివృద్ధిలో అన్ని విధాల సహకరించాలన్నారు.

ప్రీహోల్డు భూములను పరిశీలించిన సబ్‌కలెక్టర్

మదనపల్లె, ఆగస్టు 29 ప్రభాతవార్త :

మదనపల్లె పరిసర ప్రాంతాల్లోని వలసపల్లె, పప్పిరెడ్డిగారిపల్లి, చిప్పిలి, కోళ్ళబైలు గ్రామాల్లో ఉన్న ప్రీహోల్డ్ భూములను సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ పరిశీలించారు. గురువారం ఆయన తహశీల్దార్ ఖాజాబీ, సర్వేయర్లు, విఆర్ఓలతో కలసి ప్రీహోల్డ్ భూముల రికార్డులను క్షేత్రస్థాయిలో వెళ్లి పరిశీలించారు. ప్రీహోల్డ్ భూములకు సంబంధించి రికార్డులను రీ వెరిఫికేషన్‌ను చేపట్టారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ ప్రభుత్వ భూములను,డికేటి, చుక్కల భూములు, 22-ఎలో ఉన్న భూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సబ్‌కలెక్టరేట్ వెంట ఆర్ఐ రెడ్డప్ప, ఆయా గ్రామాల విఆర్ఓలు పాల్గొన్నారు.

రెవెన్యూ భూబాధితులకు న్యాయం చేయండి

మదనపల్లె, ఆగస్టు 29 ప్రభాతవార్త :

మదనపల్లె రెవెన్యూ భూ బాధితులకు న్యాయం చేయాలని రెవెన్యూశాఖ మంత్రి సత్యప్రసాద్‌కు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ఈశ్వరయ్యలు డిమాండ్ చేశారు. గురువారం మంత్రిని కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మదనపల్లె రెవెన్యూ డివిజన్ పరిధిలో పేదల భూములు, ప్రభుత్వ భూములు, 22-ఏలో జరిగిన అరాచకాలపై సమగ్ర విచారణ జరపాలని మంత్రిని కోరడం జరిగిందన్నారు. సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో జరిగిన అగ్ని ఘటనపై కూడా విచారణ జరిపి బాధ్యులను శిక్షించాలన్నారు. ఘటన జరిగి నెలకు పైన అవుతున్నా ఇంతవరకు చర్యలు చేపట్టలేదన్నారు. 22-ఎలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలన్నారు. అదే విధంగా చుక్కల భూములు, ధర్మాదాయ, దేవాదాయ, చెరువు, వాగు, వంక పరంబోకు, ఇనాం భూములు ప్రీహోల్డ్ చేయించి రిజిస్ట్రేషన్ చేసుకొన్నారన్నారు. భూ కబ్జాదారులు రెవెన్యూ అధికారులతో మిలాకతు అయి రికార్డులను దగ్ధం చేశారన్నారు. ప్రీహోల్డ్ చేసి రిజిస్ట్రేషన్, కన్వర్షన్ చేసిన వాటిని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మదనపల్లె నియోజకవర్గ కార్యదర్శి మురళి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టిక్కర్ కలిగిన కారు ఢీ కొని నేతన్న మృతి

మదనపల్లెక్రైం, ఆగస్టు 29 ప్రభాతవార్త :

పోలీస్ సిక్కర్ కలిగి ఉన్న కారు ఢీ కొని చేనేత కార్మికుడు తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. తిరుపతిలో చికిత్సలు పొందుతూ గురువారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కురబలకోట మండలం వనమరెడ్డిగారిపల్లె పంచాయితీ, పెద్దపల్లెకు చెందిన చేనేత కార్మికుడు రాఘవరెడ్డి(60)సొంత పనిని మిత్తం ద్విచక్రవాహనంలో సిటిఎం రైల్వేస్టేషన్ వద్ద ఉన్న పాతూరుకు వెళ్ళాడు. పనిముగుంచుకొని తిరిగి ఇంటికి వచ్చేందుకు రైల్వేగేటు వద్దకు రాగానే పోలీస్‌కారు వేగంగా వచ్చి చేనేత కార్మికున్ని ఢీ కొంది. ఈ ప్రమాదంలో తలకు బలమైన గాయాలు తీవ్రంగా గాయపడిన బాధితున్ని 108లో జిల్లా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి, మెరుగైన వైద్యం అందించి నేతన్న ఆరోగ్యం మరింత మెరుగుకోసం తిరుపతి రుయాకు తరలించారు. అక్కడి చికిత్సలు పొందుతూ గురువారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుని కుటుంబీకులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

విధులకు ఆటంకం కలిగించారని ఎంఈఓకు ఫిర్యాదు

రామసముద్రం, ఆగస్టు 29 ప్రభాతవార్త :

విధులకు ఆటంకం కలిగించారని గురువారం మండల ఎంఈఒ హేమలతకు ఫిర్యాదు చేశారు. మండలంలోని మూగవాడి పంచాయితీ గుండ్లపల్లె మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో మదనపల్లెకు చెందిన ఉత్తన్న, అనుచరులు వచ్చి అధికారులు అనుమతి లేకుండా పాటశాలలోని ఉపాధ్యాయులను అగౌరవంగా మాట్లాడి, సెల్‌ఫోన్లతో ఫోటోలు తీసినారని హెచ్ఎం మనోహర్‌రాజు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. దీనిపై పోలీసులకు కూడా ఫిర్యాదుచేసినట్లు తెలిపారు.

మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి నియోజకవర్గ అధ్యక్షునిగా జహంగీర్

బద్వేలు అర్బన్, ఆగస్టు 29 (ప్రభాతవార్త):

మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి నియోజకవర్గ అధ్యక్షునిగా షేక్ జహంగీర్ బాష ఎన్నికయ్యారు. గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఫరూక్ శుభ్లి జహంగీర్‌కు నియామపక పత్రం అందజేసినట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీలో చురుకైన కార్యకర్తగా, తెలుగు యువత ఉపాధ్యక్షునిగా సేవలందిస్తున్న జహంగీర్ ప్రస్తుత మైనార్టీ అధ్యక్షునిగా నియమించడంతో తనబాధ్యత మరింత పెరిగిందని, ఇందుకోసం మైనార్టీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషిచేస్తానన్నారు. అలాగే తన ఎన్నికకు సహకరించిన శుభ్లికి ధన్యవాదాలు తెలిపారు.

గిడుగు రామమూర్తి జయంతికి ఘన నివాళి

నందలూరు,ఆగష్టు 29,ప్రభాతవార్త:

నందలూరు మండలంలో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ఎర్రి పాపాయి గారి పల్లె మందు ఉన్న విభా ఎరుబైట్ స్కూల్ చైర్మన్ డాక్టర్ బప్పు జయ భాస్కరరావు సారథ్యంలో, లయన్స్ అండ్ వాకర్స్ క్లబ్స్ ఆధ్వర్యంలో మన్నెం రామమోహన్ అధ్యక్షతన తెలుగు భాషా దినోత్సవం మరియు గిడుగు రామమూర్తి పంతులు జయంతి పురస్కరించుకుని ఆయనకు ఘనంగా నివాళులరింపించారు. ఈ సందర్భంగా మన్నెం రామమోహన్ మాట్లాడుతూ గిడుగు రామమూర్తి పంతులు శ్రీకాకుళం జిల్లాలో జన్మించి ఆ రోజుల్లోనే పలు సాహిత్యాలను రచించడం జరిగిందని, అంతేకాకుండా గ్రాంథికం గా ఉన్నటువంటి రచన లను సరళమైన, సులభమైన వాక్యాలతో అనువదించి సామాన్యులకు కూడా అర్థమయ్యే విధంగా పలు రచనలు చేసి తెలుగు భాషాకు ఎంతో పేరు ప్రఖ్యాతులు వచ్చే విధంగా సేవ చేయడం జరిగిందని అందువల్లే వారి జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని అని తెలియజేశారు.ఈ సందర్భంగా గిడుగు రామమూర్తి జయంతి స్మరించుకంటూ ఘనంగా నివాళుల్పరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్ కుర్రా మణి యాదవ్, వాకర్ మోడపోతుల రాము, వాకర్ ఉప్పుశెట్టి సుధీర్, లయన్ కొత్తపల్లి రాజా చారి, గంధం, గంగాధర్, గుండు సురేష్, బోధనకు త్యాగరాజు, హెచ్‌డి ప్రసాద్ పాల్గొన్నారు.

31న ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం

పీలేరు, ఆగస్టు 29 ప్రభాతవార్తః

ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమం ఈనెల 31న నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డి తెలిపారు. సెప్టెంబరు 01న ఆదివారం సెలవు కావడంతో ఆగస్టు 31వ తేదీనే పెన్షన్లు పంపిణీ కార్యక్రమం జరుగుతుందన్నారు. లబ్ధిదారులందరూ 31వ తేదీన ఇళ్ళ వద్దే అందుబాటులో ఉండాలని కోరారు. ఏదైనా ఒకటి రెండు పెన్షన్లు అనివార్య కారణాల వల్ల పంపిణీ జరగకపోతే వాటిని 2వ తేదీన పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

అవగాహన లోపమే వ్యాధులకు మూలం

పీలేరు, ఆగస్టు 29 ప్రభాతవార్తః

మంచి ఆరోగ్యం, శుభ్రతతోనే సాధ్యం కావున శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతని తలపుల పీహెచ్‌సీ వైద్యాధికారి చంద్రశేఖర్ అన్నారు. గురువారం పట్టణంలోని మోడల్‌కాలనీలో డాక్టర్ పారామెడికల్ బందంతో కలిసి అవగాహన లోపమే అంటువ్యాధులకు మూలం అంశంపై అక్కడి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా డాక్టర్ వివరిస్తూ ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో జీవించాలంటే వ్యాధుల రహిత సమాజం అవగాహనతోనే సాధ్యమన్నారు. అన్ని వేళలా తాజా భోజనం, ఆహార పదార్థాలు తినడం, మల విసర్జన తరువాత చేతులు శుభ్రం చేసుకోవడం, పరిసరాలు పరిశుభ్రత విధిగా పాటించాన్నారు. లేనిచో టైఫాయిడ్, అతిసారం, రక్తవిరేచనాలు, పచ్చకామెర్లు, పోలియో తదితర వ్యాధులు విజంభించే అవకాశం ఉందని డాక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, శ్రీనివాసులు, లక్ష్మీ, సౌజన్య, లావణ్య, వెంకటరత్నం ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

పీహెచ్‌సీలోనే కాన్పులు నిర్వహించాలి

పీలేరు, ఆగస్టు 29 ప్రభాతవార్తః

నియోజకవర్గంలోని వాల్మీకిపురం పీహెచ్‌సీలోనే కాన్పులు పెరిగేలా గ్రామీణప్రాంతాల్లో గర్భవతులను, వారి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించి ఆసుపత్రిలో కాన్పులు జరిగేలా చేయాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ రమేష్‌బాబు సూచించారు. గురువారం పెద్దల బీసీజీ టీకాల కార్యక్రమంలో భాగంగా చింతపర్తి పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీచేశారు. తనిఖీలో భాగంగా డ్రగ్స్ స్టోర్ పరిశీలించి అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఫార్మసిస్టును ఆదేశించి అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఫార్మశిస్టును ఆదేశించారు. డెలివరీ గదిని పరిశీలించి ఆక్సిజన్ అందుబాటులో ఉంచుకుని ఉపయోగించుకోవాలని స్టాఫ్‌నర్సును ఆదేశించారు. హాజరు పట్టికను పరిశీలించారు. అనంతరం చింతపర్తి పీహెచ్‌సీ పరిధిలోని చింతలవారిపల్లెలో నిర్వహిస్తున్న 104 సేవలను తనిఖీచేశారు. ఈకార్యక్రమంలో వైద్యులు శ్రీవిద్య, జులేఖ, సీనియర్ అసిస్టెంట్ కిరణ్‌బాబు, సుదాకర్, బునబీ, సురేష్, కరుణ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

సాహిత్య ప్రయోజనం సమాజం కోసమే

పీలేరు, ఆగస్టు 29 ప్రభాతవార్తః

సాహిత్య ప్రయోజనం సమాజం కోసమేనని ప్రముఖ కవి శ్రీవెంకటేశ్వర విశ్వ విద్యాలయం మాజీ పాలకమండలి సభ్యులు డాక్టర్ వేంపల్లె అబ్దుల్ ఖాదర్ తెలిపారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో తెలుగుబాషా సమితి ఆధ్వర్యంలో తెలుగుబాషా దినోత్సవం కార్యక్రమాన్ని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం నటరాజ అధ్యక్షతన విద్యార్థులచే తెలుగుబాష ఔన్నత్యాన్ని చాటుతూ నినాదాలతో ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు, ఈసమావేశానికి హాజరైన వేంపల్లె అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ సాహిత్య ప్రయోజనం సమాజం కోసమేనని ప్రజలు మాట్లాడేభాష పుస్తకంలోని బాషకు బేధము లేకుండా ఉండడమే వ్యవహార బాషయని, ప్రజలకు అర్థమయ్యే బాషలో పరిపాలన జరిగితే సుపరిపాలన అవుతుందని, అందుకే గిడుగు రామమూర్తి వ్యవహారిక బాష సష్టించారన్నారు. విశిష్ట అతిధి విశ్రాంత తెలుగు అధ్యాపకులు అన్నయ్య నాయుడు మాట్లాడుతూ తెలుగు బాషను ప్రాథమిక స్థాయి నుంచి చదవి, తరువాత ఆంగ్లబాషను అభ్యసించిన సర్వేపల్లె రాధాకష్ణన్ దేశానికి రాష్ట్రపతి అయ్యారని ఆంధ్రుడై మాతబాష అభ్యసనంతోనే ఉన్నత శిఖరాలు అందుకుని పీపీ నరసింహారావు దేశ ప్రధాని అయ్యారని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు తెలుగుబాషను చదువుకుని ఉన్నతస్థానాన్ని పొందారని ఇలాంటి వారే మనకు ఆదర్శమన్నారు. ఆత్మీయ అతిధి విశ్రాంత తెలుగు పండితులు విద్వాన్‌ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుబాష ఔన్నత్యాన్ని ప్రాచీన కవులు గ్రాంథిక బాషలో వివరించారన్నారు. దానినే వ్యవహారిక బాషగా ఉద్యమ కారులు పితామహులు గిడుగు రామమూర్తి ప్రథమ అడుగు పడిందని పేర్కొన్నారు. తెలుగుబాషకు గొడుగు పట్టిన ప్రథమ పౌరుడని ఆయన జన్మదినం తెలుగుబాష ఉన్నతికి మార్గదర్శకం కావాలన్నారు. అందుకే అమ్మ బాష తెలుగుబాష, అమత బాషన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విద్యార్థులకు అతిధులచే బహుమతులు అందజేశారు. అలాగే అతిధులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుబాషా సమితి వ్యవస్థాపకులు జలకనూరి మురళీధర్ రాజు, సరస్వతి శ్రీరాములు రాజు, ఎంఈఒ లోకేశ్వరరెడ్డి, పద్మావతి, తెలుగు ఉపాధ్యాయులు రాజన్న, తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగు భాష ఔన్నత్యం కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి గిడుగు

గాలివీడు, ఆగస్టు 29(ప్రభాతవార్త):

తెలుగు భాష ఔన్నత్యం కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి గిడుగు రామమూర్తి అని ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం అంతర్జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాష దినోత్సవాలను పురస్కరించుకుని నూలివీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గిడుగు రామమూర్తి, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ని భాషలు నేర్చుకున్నా తల్లి భాషను మరవద్దని, గిడుగు వారి స్ఫూర్తి కొనసాగించాలన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు ఫయాజ్ మాట్లాడుతూ ధ్యాన్‌చంద్ దేశానికి అందించిన క్రీడాసేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థులకు తెలుగు భాష, క్రీడా అంశాలపై క్విజ్, వక్తృత్వ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ జనార్ధన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తెలుగు బాషను పరిరక్షించుకుందాం

వీరబల్లి, ఆగష్టు 29, ప్రభాతవార్త :

తెలుగుబాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ప్రభత్వ జూనియర్ కళాశాలలో యన్‌యస్‌యస్ యూనిట్ అధ్వర్యంలో గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ అజంతుల్లా మాట్లాడుతూ తెలుగు బాషను పరిరక్షించుకుందాం అని పిలుపు నిచ్చిరు. మన భావితరాలకు తెలుగు ప్రాముఖ్యతను, ఆవస్యకతను, తెలియజేసి కాపాడాలని తెలియజేశారు. ఎన్‌యస్‌యస్ ప్రోగ్రామ్2 రఘురామయ్య మాట్లాడుతూ అమ్మవడి నందు నేర్చుకున్న భాష కాబట్టి మాతృభాష అని ప్రపంచంలోనే తెలుగు మాట్లాడే వారి సంఖ్య 5వ స్థానానికి పడిపోయిందని ప్రభుత్వ పరంగా కూడా శాఖను ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని తెలిపారు. అనంతరం యన్‌యస్‌యస్ ప్రోగ్రాం1 అధికారి శాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ తెలుగులోని కమ్మదనాన్ని, తీయదనాన్ని, ఆస్వాదించాలని దీని మాదుర్యత పరాయి భాషలకు కూడా రాదని, ప్రతి ఒక్కరి తెలుగు వారు కుటుంభంలోని పిల్లలతో తెలుగు మాట్లాడించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమమంలో ఆధ్యాపకులు బి.వర(ప్రసాద్, భాస్కర్, రమేష్ రాజు, ఎస్‌యస్‌యస్ విధ్యార్థులు పాల్గొన్నారు.

ఈనెల 31న పెంక్షన్ల పంపిణీ

పెద్దమండ్యం ఆగస్టు 29 ప్రభాతవార్త

ప్రభుత్వం ఆదేశాలమేరకూ ఈ నెల 31వతేదీన వందశాతం పెవక్షన్లు పంపిణీ చేయాలని ఆదేశాలు వచ్చినట్లు ఎంపిడివో శ్రీధర్ తెలిపారు. 1వతేది ఆదివారం కావడంతో శనివారమే సచివాలయ ఉద్యోగులచే పూర్తిస్థాయిలో వందశాతం పెంక్షన్లు తెల్లవారి 5గంటలకే పంపిణీకి రంగంసిద్దం చేస్తున్నట్లు తెలిపారు. కావున పెంక్షన్‌దార్లు ఎక్కడున్నా శనివారం ఉదయం ఇండ్లకుచేరుకుని పెంక్షన్ పొందాలని సూచించారు. ఈ మేరకు సచివాలయ ఉద్యోగులు 30వతేదీన పెంక్షన్ సొమ్మును బ్యాంకుల ద్వారా పొందాలని శనివారం ఉదయం నుండి పూర్తిస్థాయిలో పెంక్షన్లు ఒకరోజు ముందుగా పంపిణీచేయాలని సూచించారు.

ఘనంగా మాతృభాషా దినోత్సవం

పెద్దమండ్యం ఆగస్టు 29 ప్రభాతవార్త

మండలంలోని అన్నిపాఠశాలల్లో మాతృభాషా, అంతర్జాతీయ్య క్రీడాదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గిడుగువెంకట రామ్మూర్తి పంతులు వారి జన్మదినం సందర్భంగా మాతృ భాషవం యొక్క ప్రాముఖ్యతను యల్లంవారిపల్లె జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడు భాస్కర్‌రెడ్డి అమూల్యమైన సందేశాన్ని కవిత్యం, పద్యాలు, పాటల రూపంలో తెలుగుభాషా ఘనకీర్తిని చాటిచెప్పారు. ఎంఈవో రామక్రిష్ణా తమ అమూల్యమైన సందేశాన్ని తెలుగుభాష గురించి వివరించారు. అనంతరం ప్రధానుపాధ్యాయులు తోటి ఉపాధ్యాయులు కలసి సన్మానించడం జరిగింది. తెలుగుభాషకు ప్రాధాన్యతకల్పి ంచి భాష యొక్క కీర్తి ప్రతిష్టలను పెంచేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు.

వైఎస్ఆర్‌సిపి నాయకుడిని పరామర్శించిన శ్రీకాంత్‌రెడ్డి, దేవనాథరెడ్డిలు

చిన్నమండెం, ఆగస్టు 29, ప్రభాతవార్త :

చిన్నమండెం మండలం మల్లూరు గ్రామం బెల్లం వాండ్లపల్లెకు చెందిన వైఎస్ఆర్‌సిపి నాయకుడు బయారెడ్డి ఇటీవల గుండెపోటుకు గురై చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి పొందుతున్నారు. గురువారం బెల్లంవాండ్లపల్లెలో బయారెడ్డిని వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి, జడ్పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డిలు పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. త్వరిత గతిన ఆరోగ్యం కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి వెంట వైఎస్ఆర్‌సిపి నాయకులు షఫీ, రమణారెడ్డి, సుధాకర్, వెంకట్రామిరెడ్డి, రెడ్డిబాష తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

చిన్నమండెం, ఆగస్టు 29, ప్రభాతవార్త :

మండలంలోని స్థానిక ఆదర్శ పాఠశాలలో గురువారం తెలుగుభాషా, క్రీడల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుబాష అధ్యాపకులు సుబ్బరాయుడు, గోపాలు మాట్లాడుతూ తెలుగు బాషా వ్యవహారిక భాషగా దక్షణభారత, దేశ భాష లందు సమన్వత భాషగా తీర్చి

తేనె కన్నా తీయనిది అమ్మ భాషా

వైవీయూ, ఆగస్టు 29, ప్రభాతవార్త:

తేనె కన్నా తీయనైనది అమ్మభాషా అని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. కృష్ణారెడ్డి అన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం తెలుగుశాఖ అధిపతి ఆచార్య పార్వతి అధ్యక్షతన తెలుగుభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆచార్య కె. కృష్ణారెడ్డి హాజరై మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధి జరిగినట్లు సాంకేతికతను తెలుగుశాఖ అందిపుచ్చుకొని అభివృద్ధి దిశగా వెళుతుండడం సంతోషదాయకమన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన కుసచివులు ఆచార్య ఎస్. రఘునాథరెడ్డి మాట్లాడుతూ గిడుగు రామూర్తి పంతులు తెలుగు భాషాకు చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. వైవీయూలో ఎటు చూసిన వేమన పద్యాలు, తెలుగు సూక్తులు కనిపిస్తాయన్నారు. ప్రత్యేక న్యాయాధికారి పసుపులేటి శంకర్ మాట్లాడుతూ ప్రపంచ భాషాల్లో తెలుగు భాషా గొప్పదన్నారు. తెలుగు భాషా చరిత్ర సాహిత్యం మహోన్నతమైనదని కొనియాడారు. మరో అతిథి డాక్టర్ అంకె శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు శాసనాలు, కైఫియత్తులు, చరిత్ర మరిచిపోయిన కవుల గురించి అవగాహన కల్పించారు. రాయలసీమా భాషా, సాహిత్యం ఇతర ప్రాంతాలకు తీసిపోదని, దీనిపై మరింత పరిశోధన జరగాలని ఆకాంక్షించారు. వక్తలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుశాఖ ఆచార్యులు తప్పెట రామప్రసాదరెడ్డి, రమాదేవి, ఎం.ఎం. వినోదిని, ఆర్ట్స్ విభాగ డీన్ ఆచార్య గంగయ్య విద్యార్థులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయిలో సత్తా చాటిన అగడూరు విద్యార్థులు

**తొండూరు, ఆగస్టు 29, ప్రభాతవార్త ఃఃః